# ప్రేమ-సంఘము యొక్క ప్రసరణ వ్యవస్థ

## Love – The Circulatory System of the Church

**పాఠ్యోద్దేశము:** క్రీస్తు శరీరములో పనిచేయుచుండగా దేవుని కుమారుల ప్రవర్తన వేషధారణ లేకుండా ప్రేమను ఎలా వృద్ధిపరచు కొనునో తెలియజేయుట.

**లేఖనము :** రోమా 12:9-16.

పదనిర్వచనములు W.E.Vine వ్రాసిన "యాన్ ఎక్స్‌పోజిటరీ డిక్షనరీ ఆఫ్ న్యూ టెస్టమెంట్ వర్డ్స్" నుండి తీసుకొనబడినవి (An expository Dictionary of New Testament Words).

ప్రేమ (గ్రీకు, అగాపే- agape). అగాపేను అర్థం చేసుకోవడానికి 1 కొరింథీ. 13వ అధ్యాయాన్ని చూడుము.

వేషధారణ (అనుపాక్రిటోస్- anupokritos). నిజానికి మరొక ఉద్దేశము క్రియను ప్రేరేపిస్తుండగా ఇంకొక ఉద్దేశముతో క్రియ చేయడానికి నటించడం.

అసహ్యించుకొనుట (అపాస్టుజియో-apostugeo). భయంతో వణకటం, ద్వేషించడాన్ని సూచిస్తుంది.

చెడు (పొనెరోస్-poneros). శ్రమను, నొప్పిని, దుఃఖాన్ని మరియు హానికరమైన చెడుకు కారణమయ్యే చెడును సూచిస్తుంది.

మంచి (అగతోన్-agathon). గుణములో లేదా వ్యవస్థలో మంచిగా నుండుటచేత దాని ప్రభావమునందు ప్రయోజనకరమైన దానిని సూచిస్తుంది.

సహోదర ప్రేమ (ఫిలదెల్ఫియా-philadelphia)

రెండు పదాలు ఫిలియో అనగా ప్రేమించుట మరియు అడెల్ఫియా అనగా సహోదర అని అర్థం. అందుచేత సహోదర సంబంధము మరియు ఈ రకమైన దానిని కలిగిన సమాజమే సహోదరత్వము.

ఘనత (టైమ్-time). తమకు తాముగా తమవని చెప్పుకోవడానికి బదులు, ప్రాథమికంగా ఒకరికి ఒకరు విశ్వాసుల చేత ఇవ్వబడాల్సిన విలువ మరియు ప్రయోజనము.

వెనుకబడుట (ఒక్నెరోస్-okneros). సోమరియైన, కృంగిపోవు, అలసిపోవు.

శ్రద్ధ (స్పూడే-skpoude). వ్యాపారము, ఉత్సాహము, ఆసక్తి.

తీవ్రత (జియో-zeo). వేడిగా నుండుట, మండుట. ఆత్మలో తీవ్రంగా నుండుటను గూర్చిన ఉదాహరణకై, అపొ.కార్య. 18:25 చూడుము.

ఆత్మ (న్యూమా-pheuma). ప్రాథమికంగా గాలిని సూచిస్తుంది. ఆత్మ గాలి వలె అదృశ్యమైనది, దేహము లేనిది మరియు శక్తివంతమైనది.

సేవించుట (డోలేవో-douleuo). బానిసగా నుండుట, ప్రభువుకు బానిసవలె సేవ చేయుట.

ఆనందించుట (కైరో- chairo). ఆనందముగా నుండుట.

నిరీక్షణ (ఎల్పిస్-elpis). అనుకూలమైన మరియు నిశ్చయమైన ఆకాంక్ష. ఇది రోమా 8:24, 25లో అదృశ్యమైన దానితోను మరియు భవిష్యత్తుతోను చేయవలసియున్నది.

సహించుట (హుపొమెనొ-hupomeno). అక్షరార్థంగా ఓర్పుతో నిలిచియుండుట.

శ్రమ (త్లిప్సిస్-thlipsis). నొక్కుట, ఒత్తిడి, ఆత్మకు భారము కలుగుచేయు నది ఏదైనా.

భక్తి (ప్రొస్కార్టెరెవో-proskartereo). బలముగా నుండుట, సహించుట, నిలకడగా కొనసాగుట, ప్రార్థనలో ఎడతెగక కొనసాగినట్లు.

ప్రార్థన (ప్రొసెఉకె-proseuche). క్రుమ్మరింపబడుట.

కానుకలిచ్చుట(కొయినొనియో-Koinoneo). పంచిపెట్టుట (పంచుకోవడం సహ వాసము, కూడిక, 2 కొరింథీ. 9:13).

ఆతిథ్యము (ఫిలొక్సెనియా-philoxenia). రెండు పదాలు:ఫిలాన్-ప్రేమించుట; క్సినాస్-యాత్రికుడు.

దీవించుట (యూలొజియో-eulogeo). క్షేమమును పలుకుట.

హింసించుట (డైకో-dioko). పారిపోవునట్లు చేయుట, తోలి వేయుట.

శాపము (కటరావొమై-kataraomai). ఒక వ్యక్తికి లేదా వస్తువుకు వ్యతిరేకంగా చెడును ఆశించుట.

ఏడ్చుట (క్లాయో-klaio). ముందుగా పగలగొట్టుట, దుఃఖించుట.

### ఉపోద్ఘాతము

సాధారణంగా శరీరాలన్నిటికీ ప్రసరణ వ్యవస్థ (circulatory system) ఉంటుంది. మావన శరీరమంతయు ప్రసరించేది రక్తము. పసరు, మొక్క నాళీయ వ్యవస్థ ద్వారా ప్రసరిస్తుంది. ఆరోగ్యకరమైన జీవితానికి మరియు శరీర బలానికి ప్రసరణ అనేది అవసరము. క్రీస్తు సంఘమే క్రీస్తు శరీరమైయున్నది; కాబట్టి, ఆరోగ్యకరమైన సంఘము ప్రసరణ వ్యవస్థను కలిగియుంటుంది. సభ్యత్వమంతటికీ ప్రసరించేది ప్రేమ. ఇది కేవలము శరీరమంతయు ప్రసరించేది మాత్రమే కాదు; అయిననూ, ప్రేమ చాలా ప్రాముఖ్యమైనది.

క్రీస్తు శరీరము ద్వారా ప్రవహించే ప్రేమ “అగాపే” అనే గ్రీకు పదము నుండి తర్జుమా చేయబడింది. రోమా పత్రిక 5వ అధ్యామందలి మన అభ్యాసముల నుండి, మనమింకను పాపులమైయుండగానే దేవుడు మనకు చూపించిన ప్రేమ వంటిది ఇదేనని మనం అర్థం చేసుకుంటాము. ఇది తల్లిదండ్రుల వంటి ప్రేమ. ఇది శత్రువును సహితం ప్రేమించడానికి నాణ్యతను మరియు బలమును కలిగియుంది. ఇది బదులుగా ఇవ్వమని కోరదు.

*ఇప్పుడు సంఘము ఆయనలో ఎలా పనిచేయాలో ఉదహరించుటకు యేసు ఒక మొక్కను వాడెను. యోహాను 15:1-11 చూడుము.*

> *ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నా యందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచి యుండునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు.*
>
> *యోహాను 15:5.*

క్రీస్తునందు నిలిచియుండుట అంటే ఆయన ప్రేమలో నిలిచియుండటము (మన వాక్య భాగంలో 9వ వచనం). శరీరములో ప్రేమ ప్రవహించుటను ఎలా కాపాడుకోవాలో మనం అర్థం చేసుకోవాలి. శరీరములో ప్రేమ నుండి ఒక సభ్యుడు గనుక తొలగిపోతే అతడు లేదా ఆమె అనారోగ్యముతో పాల్గొనే వ్యక్తిగా మారిపోతారు. సంఘము బాధనొందుతుంది, అలాగే సభ్యుడు కూడా బాధనొందుతాడు (రోమా 15:5,6). ప్రతి కీలు సరఫరా చేయు దానిపై సంఘము ఆధారపడియుంటుంది (ఎఫెసీ. 4:16). అనారోగ్యకరమైన శరీరంతో యేసు సంతోషంగా ఉండలేడు. క్రైస్తవులుగా మనం శరీరమందలి అవయవాలుగా మన ద్వారా ప్రేమను ప్రవహింపచేయుటను నేర్చుకొనుట కోరుకుందాము.

వారు సభ్యులైయున్న క్రీస్తు శరీరములో వ్యక్తిగత సభ్యుడు ప్రేమను ప్రవహింపచేయగలడని మన వాక్య భాగంలో పలు విషయాలు చేర్చబడ్డాయి. పలు విషయాలు చేర్చబడ్డాయి. దయచేసి లేఖనాన్ని చదివి, ఒక ఆరోగ్యవంతమైన సంఘాన్ని వివరించడానికి పౌలు వాడిన ప్రతి ప్రాముఖ్యమైన పదము యొక్క నిర్వచనాన్ని అభ్యసించుము. ఈ పాఠలో మనం ప్రేమను ప్రవహింపచేస్తూ ఉండుట ఎలాగో నేర్చుకుందాము. అలాగే క్రీస్తు శరీరానికి ప్రతి క్రైస్తవుడు అర్పించగల కొన్ని సంగతులను పరిగణిద్దాం.

## పాఠము

వేషధారణతో కూడిన ప్రేమ ఆరోగ్యకరమైన శరీరాన్ని తయారు చేయదు (ఎఫెసీ. 3:17-19). క్రైస్తవులందరూ ప్రేమించాలని కోరుతున్నారు. కొన్ని సార్లు మనం చక్కగా చేయగలిగేది వేషధారణలో ప్రేమించుట అని గుర్తిస్తాం. అనారోగ్యకరమైన ప్రేమను ఆరోగ్యకరమైన ప్రేమగా మార్చడానికి ఒకర్ని ప్రేమించడం సాధకము చేయడమే మార్గము. దేవుడు మనకు సంఘ కుటుంబాన్ని ఇవ్వడానికి ఇదొక కారణము.

మన బ్రతుకులలో పరిశుద్ధాత్మ సన్నిధిని సూక్ష్మంగా తెలుసుకోవడం అనేది మన ప్రేమ నాణ్యతను పెంచునట్లు సహాయం చేస్తుంది (రోమా 5:5). నమ్మకస్థులైన క్రైస్తవులతో పరిశుద్ధాత్మ సహవాసమనేది “క్రీస్తునందు” మనం భూమి మీద జీవించుచుండగా దేవునితో సహవాసము చేయడమే. వేషధారణను తీసివేయడానికి మరొక అభ్యాసము ఏమిటంటే చెడును అసహ్యించుకొని మంచిని గట్టిగా పట్టుకోవడమే. దాని ప్రభావమునందు ఉండే లాభదాయకమైనది ఏదో దాని కోసం మనం ఎదురుచూస్తాం. ఇతరులకు నొప్పిని బాధను కలిగించే దానిని మనం ద్వేషిస్తాము.

క్రీస్తు శరీరములో మనం “ప్రేమను గడ్డ” కట్టించకుండా ఉంటామని ఎలా చెప్పగలం? మనం ఒకనికి ఒకరము సహోదర ప్రేమలో అను రాగమును చూపుదుము (10వ వచనం). సహోదర సహోదరీల కుంటుంబమువలె క్రొత్త నిబంధన సంఘము పనిచేయుచున్నది; కాబట్టి, ఇది ఊరకనే ఒక వ్యవస్థ వలె పనిచేయు మత గుంపుల నుండి దానికదే వేరవుతుంది. అది దానికదే అన్ని ఆచార వ్యవహారములన్నిటి నుండి వేరవుతుంది. మనం దేవుని ఇంటివారము (ఎఫెసీ. 2:19; హెబ్రీ.2:11-13). మనము దేవుని కుమారులము మరియు కుమార్తెలమైయున్నాము (2 కొరింథీ. 6:19; హెబ్రీ. 12:5-9). నిత్యత్వపు సహవాసముగా మన సంఘ కుటుంబమును గూర్చి మనం తప్పక ఆలోచించాలి (1 పేతురు. 1:22, 23).

సహోదర ప్రేమను సాధకము చేయు సంఘము ఎలా సమాజములో నిలబడుతుందో మీరు చూడగలరు. ఒకనికి ఒకరు ఘనత నివ్వడానికి ప్రాధాన్యతనిచ్చే సంఘమును గూర్చి ఏమిటి? ఒక చిన్న గౌరవ పతాకము లేదా బిరుదుపై లోకంలో జరిగే గొడవను గూర్చి అంతయు చెప్పిన తర్వాత, నిత్యత్వములో దేవుని కుమారులుగా తమ మహిమ కొరకు వేచియుండడానికి ఇష్టపడే ప్రజల గుంపును కనుగొనడం నూతనంగా ఉంటుంది. సభ్యులు సహోదర ప్రేమను సాధకము చేసినప్పుడు మరియు అదే సమయంలో ఒకరికి ఒకరు గౌరవాన్ని ఇచ్చినప్పుడు, ఆ సంఘానికి గొప్ప సంగతులు చేర్చబడతాయి. బలహీన సభ్యులు పైకెత్తబడతారు మరియు గర్విష్టులైన ప్రజలు దీనులవుతారు (యాకోబు 1:9,10).

ఒక కర్తవ్యాన్ని పూర్తిచేయడానికి మనం వాడే పద్ధతి-కర్తవ్యం ఎవరి కోసమైతే ప్రదర్శింబడుతుందో వారిపట్ల మన వైఖరిని సూచిస్తుంది. వెనుకబడిపోవుట మరియు నెమ్మదిగా చేరుట అనేవి క్రీస్తు శరీరములో ప్రేమ ప్రవాహమును ఆపివేస్తాయి. అలాగే ఇది విశ్వాసము యొక్క బలహీనతను సూచిస్తుంది. మనం సేవ చేయు వ్యక్తి ప్రాముఖ్యమైనవాడని మనం పరిగణిస్తే దాదాపుగా ప్రతి ఒక్కరూ తీవ్రంగా పనిచేస్తారు. మన తోటి సంఘ సభ్యుల పట్ల మన సేవ క్రీస్తుకు తగ్గకుండా ఉన్నట్లయితే, మనం “ఆత్మయందు తీవ్రత” గలవారమవుతాము. క్రీస్తుసంఘము వాస్తవానికి క్రీస్తు శరీరమై యున్నది. మనం సంఘ సభ్యులకు సేవ చేసినట్లయితే మనం ప్రభువును సేవిస్తున్నట్లే, ఎందుకంటే వారు ఆయన శరీరమందలి అవయవములైయున్నారు.

ప్రేమ ఒక సభ్యుని నుండి మరొక సభ్యునికి క్రీడా బృందములోవలెనె ప్రవహిస్తుంది. ఎందుకని? ఎందుకంటె వారు ఒకే నిరీక్షణలో "ఒకరు"గా పాలు పంచు కుంటున్నారు (12వ వచనం). వారు విజయము యొక్క ఘనతలోను మరియు మహిమలోను కలిసి పాలు పంచుకోవడానికి నిరీక్షిస్తున్నారు. వీక్షకులుగా, బలమైన నిరీక్షణగల ఇతరుల ఉత్సాహములోనికి మనం లాగివేయబడడాన్ని చూస్తాము. క్రీస్తు శరీరమందలి అవయవముగా, మన సేవను బట్టి ఇతరుల ప్రేమ ప్రవాహమును ప్రోత్సహించి వారి విశ్వాసమును బలపరుస్తాము. మనం "నిరీక్షణలో ఆనందిస్తున్నాము" అని సంఘ సభ్యులు తెలుసుకొనినప్పుడు ఇది జరుగుతుంది.

మన నిరీక్షణ ఏమిటి? నిత్యత్వములో దేవుని కుమారులుగా ఆయన మహిమయందు పాలుపంచుకొనుటకు మనం నిరీక్షిస్తున్నాము. ఈ కారణాన్ని బట్టి, "శ్రమయందు తమ ఓర్పును" బట్టి క్రైస్తవులు గమనించబడగలరు (12వ వచనం). అవును, శ్రమలలో కూడా ఆనందించుట (రోమా 5:3). క్రీస్తు శరీర అవయవాలు నిరీక్షణలో ఆనందించుట కనుగొనబడినప్పుడు, తమ శోధనలను సహించే ప్రజలను మీరు కనుగొంటారు. ఫలితము బలమైన గుణము; అనగా, మరింతగా క్రీస్తువంటి క్రైస్తవులవుతారు. "ప్రతి కీలు" వలన అవయవాలన్నిటి నిరీక్షణ బలపరచబడుతుంది (ఫిలిప్పీ. 1:9-11). అయినప్పటికినీ, మరింత బలమైన నిరీక్షణ మరింత ఆనందాన్ని ఇస్తూ అది అలా కొనసాగుతూ ఉంటుంది.

మన ప్రేమ వేషధారణతో కూడినదో కాదో తెలుసుకొనుటకు మనం తప్పక పరీక్షించుకోవాలి. దేవుడ్ని ప్రేమిస్తున్నానని చెప్పి, అదే సమయంలో తన సహోదరుడ్ని ద్వేషిస్తున్న ఒక వ్యక్తి యొక్క సహోదర ప్రేమను అపొస్తలుడైన యోహాను ప్రశ్నించాడు. అతడు అన్నాడు, "ఎవడైనను-నేను దేవుని ప్రేమించుచున్నానని చెప్పి, తన సహోదరుని ద్వేషించిన యెడల అతడు అబద్ధికుడగును" (1 యోహాను 4:20). అన్నింటికంటె మిన్నగా, ప్రతి క్రైస్తవుడు ప్రేమ గుణమును గూర్చి నిశ్చయమైయుండాలి. దేవుని పట్ల మన ప్రేమ వేషధారణ లేనిదైయుండాలనేది మనం అందరము ఒప్పుకొంటాము. మరి మనం ఎలా నిశ్చయబద్ధులమైయుంటాము? మన జవాబు వేరొక ప్రశ్న నుండి వస్తుంది. సంఘములో ఉన్న నా సహోదర సహోదరులను నేను ప్రేమిస్తున్నానా?

క్రీస్తు శరీరములో ప్రేమ ప్రవాహమును తక్షణమే ఆపివేయడానికి మార్గము ఏమిటంటే ఒక అవసరత కలిగినప్పుడు పంచుకోవడంలో విఫలమవ్వడమే. పదమూడవ వచనంలో ఉన్న పదం "అవసరములలో పాలుపంచుకొనుట" ను గమనించుము. దీని అర్థమేమింటే "పంచుకోవడం". ఏ శరీరము యొక్క స్వభావమైననూ ఇదే. మన భౌతిక శరీరాలలో ఉన్న అవయవాలు బలహీన అవయవాలకు సహాయపడ్తాయి. హఠాత్తుగా స్థానభ్రంశము చెందిన వెన్నులోని ఒక ఎముక యొక్క ప్రభావాన్ని సరి చేయడానికి మరొక ఎముక కీలు నుండి ప్రయత్నిస్తుంది.

*ఈ లోకపు జీవనోపాధి గలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతని యెడల ఎంత మాత్రమును కనికరము చూపని వానియందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును? చిన్నపిల్లలారా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతము.*

*1 యోహాను 3:17, 18.*

క్రైస్తవులైన మనం పంచుకొనినప్పుడు మనం శరీరంలో ప్రేమను ప్రవహింప చేస్తాము. మన సహోదరుని అవసరతలను తీరుస్తాం, దేవునికివ్వవలసిన మహిమకు మనం కారణమవుతాము మరియు మన తరపున అర్పించబడే ప్రార్థనలను మనం కలిగియుంటాము. 2 కొరింథీ. 9:13, 14 చదువుము. భూమి పుట్టినది మొదలుకొని ఉన్న ఏ కాలములో నైనా దీని మీద అడుగు పెట్టిన గొప్ప ప్రజల గుంపు క్రీస్తు యొక్క జీవముగల సంఘమే. దేవుడు మనల్ని తన ప్రజలని పిలుచుచున్నాడు కాబట్టి, మనము గొప్పవారము. అయిననూ, "క్రీస్తునందు" అనే రాజ్యము స్థాపించబడి యుండటానికున్న కారణాన్ని మనం మరచిపోకూడదు. ఇది దేవుని కుమారులు అభివృద్ధి చెందే రాజ్యము. ఇది పాపులను పరిశుద్ధులుగా చేయుటకు వృద్ధి చేయబడింది (1 కొరింథీ. 6:9-11).

ప్రతి క్రైస్తవుడూ గుణములో లోపాన్ని కలిగియుంటాడు, ప్రత్యేకంగా క్రొత్తగా జన్మించిన క్రైస్తవులు లోపాన్ని కల్గియుంటారు. లోకములో చాలా కాలమునుండి ఉంటున్న మనలో ఉన్నవారు అనేకమైన అనారోగ్యపు ఉద్రేక వైఖరులను మరియు గుణలోపాలను కలిగియుంటారు. యేసు రూపములోనికి మారడానికి సమయము మరియు ఓర్పు అవసరమవుతుంది. దీనిని మన మనస్సులో కలిగియుండి, మనల్ని హింసించు సభ్యులైన వారికి మనలో నుండి ప్రేమను ప్రవహింపచేయగలుగుతాము (14 వచనం). తర్వాత ఈ వరుసలో, బలహీనులు మరియు బలవంతులనే దానిపై మనకొక పాఠము ఉంటుంది. ఈ సంగతినొద్ద, మనం "శపించక దీవించుడి" అని మాత్రమే చెప్తాము.

ముందుగా చెప్పబడినట్లు, మనం క్రీస్తు శరీరమందలి వాస్తవికతలో ఉన్నాము గనుక, మనం ఆనందించు వారితో ఆనందిస్తాము మరియు దుఃఖించు వారితో దుఃఖిస్తాము (15 వచనం). ఇది మనల్ని మనం పరీక్షించుకోడానికి మరొక మార్గమై యున్నది. నేను క్రీస్తు శరీరమందలి పనిచేసే భాగమేనా? నా జవాబు వ్యక్తిగత ప్రశ్నలో వస్తుంది. నేను ఆనందించు వారితో ఆనందిస్తున్నానా?, మరియు దుఃఖించు వారితో దుఃఖిస్తున్నానా? ఒక వేళ నేను చేయకపోతున్నట్లయితే, నేను శరీరమందలి సాధ్యమగు భాగాన్ని కాదు. ఒక శరీరము యొక్క అవయవాలు ఎల్లప్పుడూ బాధకు లేదా ఆనందానికి ఒకేలా స్పందిస్తాయి, అవి ప్రేమ కలిగియుండకపోతే అలా బాధనొందవు.

ఒక సంఘానికి చేర్చబడిన శక్తివంతమైన పరిమాణము ఏమిటంటే ఒకరి నొకరు ఆనందములోను దుఃఖములోను పంచుకోవడము ఒక గొప్ప ఆశీర్వాదమనునదియే. ఆనందకర సమయాలను మనం పంచుకోడానికి ఎవరైనా ఉంటే అవి మరింత ఆనందదాయకమవుతాయి. పిల్లలు ఎల్లప్పుడూ తమ ఆనంద సమయాలను మరియు దుఃఖ సమయాలను ఎలా పంచుకుంటారో గమనించుము. మనతో పాటు ఇతరులు ఏడ్చినప్పుడు మనం ఏడ్చే ఆక్రందన స్వరం తక్కువ స్వరంగా చేయబడుతుంది. యేసు కన్నీళ్ళు విడిచెను. లాజరు చనిపోయినందుకు కాదు, కాని బాధనొందిన వారి బాధను ఆయన పంచుకున్నాడు. ఆయన అతడ్ని త్వరలోనే బ్రతికిస్తాడని ఎరిగి యున్నాడు (యోహాను 11:35).

చివరగా, క్రీస్తు శరీరమందలి ప్రేమ ప్రవాహము కొరకు మనమొక గొట్టంవలె ఉండాలంటే మన వాక్య భాగమందలి పదహారవ వచనంలో, క్రైస్తవులైన మనం వ్యక్తిగతంగా అభివృద్ధి పరచుకోవాల్సిన మరికొన్ని ఇతర ఆరోగ్యకర వైఖరులను కను గొంటాము. ఈ వచనంలో నిజమయ్యే ఒక సమాజమును గూర్చిన గొప్ప కలను కమ్యూనిస్టు నాయకులు కలిగియున్నారు. కమ్యూనిస్టు పితరులు తమ ఆలోచనలను బైబిలు నుండి దొంగిలించారని చెప్పడంలో నేను సందేహించను.

> *ఒకనితో నొకడు మనస్సు కలిసి యుండుడి. హెచ్చు వాటి యందు మనస్సుంచక తగ్గువాటియందు ఆసక్తులైయుండుడి. మీకు మీరు బుద్ధిమంతులమని అనుకొనవద్దు. రోమా 12:16.*

వారు ప్రకటించిన సిద్ధాంతాన్ని వారు ఎందుకని చేరుకోలేకపోతున్నారు? ఒక కారణమేమిటంటే తమ శరీరము కొరకు మానవ శిరస్సుపై వారు ఆధారపడ్డారు. మనకు యేసుక్రీస్తు ఉన్నాడు; శిరస్సైన ఆయనలో ఉన్న మన విశ్వాసము ఒకని పట్ల ఒకరము ఒకే మనస్సు కలిగియుండునట్లు మనల్ని అనుమతిస్తుంది. అన్నింటి తరువాత, మన విశ్వాసమును బట్టి మనమందరము నీతిమంతులుగా ఎంచబడ్డాము. దేవుని నీతికి దాసులమైనట్లుగానున్న మన వైఖరినిబట్టి మనం పరిశుద్ధులమైయున్నాము. మనలోఎవ్వరూ మన నీతిని గాని పరిశుద్ధతను గాని సంపాదించలేదు. ఒకని పట్ల ఒకరము ఒకే మనస్సును మనమెందుకు కలిగియుండకూడదు? మన సహోదరులకు మరియు సహోదరీలకు పైగా మనల్ని గూర్చి మనం అతిశయించడానికి మనకు ఏమున్నది? "నీ స్వంత అంచనాలో జ్ఞానినని తలంచవద్దు".

జీవము (జోయె) పై మనుష్య వ్యవస్థల చేత ప్రదానం చేయబడే డిప్లొమాను నీవు కనుగొనవు. దీనికి సంబంధించి పట్టభద్రులెవ్వరూ లేరు. మన సాంకేతిక తెలివి లేదా అనుభవము కాకుండా జీవమును గూర్చిన మన జ్ఞానము దేవుని యొద్ద నుండి రావాలి. ఆయన మనకు దానిని "క్రీస్తునందు" బయలుపరిచాడు.

> *అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తుయేసునందున్నారు. అతిశయించువాడు ప్రభువునందే అతిశయింపవలెను అని వ్రాయబడినది నెరవేరునట్లు దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానమును నీతియు పరిశుద్ధతయు విమోచనమునాయెను. 1 కొరింథీ. 1:30, 31*

## చర్చ కోసం ప్రశ్నలు

1 క్రీస్తు శరీరమంతటా ప్రసరించు ప్రేమ రకము ఏమిటి?

2. క్రీస్తు శరీరములో ప్రేమ ప్రవహించునట్లు చేసే పలు మార్గాలను మన లేఖనము నుండి పేర్కొనుము.

3. ప్రేమ నుండి ఒక సభ్యుడు తొలగిపోయినప్పుడు ఏమి జరుగుతుంది?

4. వేషధారణతో కూడిన ప్రేమను మనం జయించడానికి సహాయపడునట్లు దేవుడు చేసిన ఏర్పాట్లు ఏమిటి?

5. ఈ లోకం యొక్క మత గుంపుల నుండి క్రీస్తు సంఘము దానికదే ఎలా వేరవ్వగలదు?

6. తమ్మును గూర్చి తాము కలిగిన తక్కువ అభిప్రాయము గల ప్రజల కొరకు ప్రత్యేకంగా మంచివైన సంగతులను మన వాక్య భాగము నుండి పేర్కొనుము.

7. గర్వముతో సమస్య గల వ్యక్తి కొరకు ప్రత్యేకంగా మంచివైన సంగతులను పేర్కొనుము.

8. మన ప్రేమ వేషధారణతో కూడినదో కాదో తెలుసుకొనుటకు మనం ఎలా పరీక్షించుకోగలము?

9. పరిశుద్ధుల అక్కరలను మనం తీర్చినప్పుడు జరిగే మూడు సంగతులను పేర్కొనుము.

10. మన ప్రభువు సంఘములో మనం సాధ్యమగు సభ్యులమని నిర్ధిష్టంగా మనం ఎలా తెలుసుకోగలము?